

పూలే జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ఆదర్శప్రాయుడు 'పూలే' : కాకాణి

అధికారులు దళారీలుగా వ్యవహరిస్తున్నారు..!

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీవ్ర విమర్శలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వ ఆధికారి, ఇంటెలిజెన్స్ చీఫ్ సీతారా మాంజనేయులు అధికార దుర్వినియోగానికి పాల్పడి. రాజకీయ దళారీగా వ్యవహరిస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉండవల్లి అరుణ్ చేత ఢిల్లీలో ఈనాడు, మార్గదర్శిపై మాట్లాడించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. వైసీపీ నేతల మాటలు ఢిల్లీలో వినడం లేదని... ఉండవల్లిని ట్రాప్ చేసి ఢిల్లీకి పంపిస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా ఉండవల్లికి తాను ఏకలవ్య శిష్యుడినన్నారు. రామోజీరావును వేధిస్తే ఆయన మీకు లొంగుతాడాని అనుకోవడం అవివేకవ ుమన్నారు. మార్గదర్శిపై ఎన్ని వేధింపులు చేసినా ఒక్కరన్నా బాధితులు మీకు ఫిర్యాదు చేశారా.అని ప్రశ్నించారు. సీతారామం జనేయులు రహస్య ప్రణాళిక నాకు ఎలా తెలిసిందో అని భయపడొద్దని, మీకు రాష్ట్ర వ్యాప్తంగా నెట్ వర్క్ ఉంటే... నాకు నీ దగ్గరే నెట్ వర్క్ ఉందన్నారు. ప్రజలు అన్ని గుర్తిస్తున్నారని, అధికారులు తమ విధులు మరిచి ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నారని, ది ఎంతో కాలం సాగదన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

కరోనా కలకలం..

ప్రజాశక్తి-నెల్లూరు

కరోనా కేసులు నాలుగు నమోదైదన్న సమాచారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అర్బన్ ప్రాంతంలోనే కరోనా కేసులు నమోదైనట్లు సమాచారం వైద్యాధికారులు ధృవీకరించారు. కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకొని పాజిటివ్ అని ఫలితం వచ్చిన ఇద్దరు హోం క్వారంటైన్‌లో ఉన్నారు. ఒకరు జిజిహెచ్‌లోనే చికిత్స పొందుతుండగా మరొకరికి కోవిడ్ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల తిరు పతిలోని రుయా వైద్యశాలకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. అర్బన్ ప్రాంతంలో కోవిడ్ కేసులు నమోదు కావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం అయి జిజిహెచ్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. జిజిహెచ్‌లో ఆక్సిజన్ నిల్వలు, ప్రత్యేక వార్డులు ఏర్పాటు, పడకలు సిద్ధం చేయడం తోపాటు ప్రతి నిత్యం జిల్లాలో కనీసం 200 మంది అను మానితులకు కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయా లని లక్ష్యంగా పెట్టుకున్నారు. కోవిడ్ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా మాస్క ధరించాలని, సామాజిక దూరం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రానైట్ లారీలు నిలిపివేత

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని చేవూరు దగ్గర నుంచి జాతీయ రహదారి మీదుగా రామాయపట్నం పోర్టు వరకు నిర్మిస్తున్న రోడ్డు కోసం గ్రానైట్ రాళ్లను తరలిస్తున్న లారీలను చేవూరుకు చెందిన బాధిత రైతులు మంగళవారం అడ్డుకున్నారు. జాతీయ రహదారి దగ్గర నుంచి చేవూరుకు వెళ్లే మార్గం మధ్యలో కర్రలు అడ్డుగా వేసి వాహన రాకపోకలను అడ్డుకున్నారు. రోడ్డు నిర్మాణం కోసం 15 నెలల కిందట రైతుల దగ్గర నుంచి భూములు కొనుగోలు చేశారు ఇంతవరకు రైతులకు పరిహారం చెల్లించకపోవడంతో అనేక సార్లు ఆందోళన చేపట్టిన రైతులు కోర్టు నిర్వాహకులు రైతులతో చర్చలు జరిపి పూర్తిస్థాయి పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి మాట తప్పడంతో మంగళ వారం నుంచి ఆందోళన చేపట్టారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించే వరకు పోరాటం : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్

విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ టిడిపి ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలం, బ్రహ్మదేవం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం నిరసన జరిగింది. ముత్తుకూరు మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్ మాట్లాడారు. మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో, 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 17 వేల కోట్ల భారం మోపారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలపై ట్రూ అప్ ఛార్జీల బాదుడు దారుణంగా ఉందని విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, సిఎం డౌన్ డౌన్ అంటూ నేతలు నినాదాలు చేశారు. నాయకులు విష్ణువర్ధన్ రావు, విజయ్ కుమార్ రెడ్డి, అలిముత్తు, మోహన్ రావు, పల్లాల కష్ణయ్య, దండు సీనయ్య, నన్ను దీనయ్య, ముసునూరు రామ్మోహన్ రెడ్డి, అక్కయ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.

ముత్తుకూరులో నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

వెంకటాచలం : పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని టిడిపి మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ డిమాండ్ చేశారు. వెంకటా చలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు.

జగనన్న విద్యా కానుక పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :

జగనన్న విద్యా కానుక నాలుగో విడత పంపిణీలో ఎటువంటి తప్పిదాలు చోటు చేసుకోకుండా పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్లానింగ్ విభాగ అధికారి, జాయింట్ డైరెక్టర్ సిహెచ్ వాసుదేవరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలోని సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయాన్ని సందర్శించారు. ఆయన అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక పంపిణీలో తీసుకోవాల్సి జాగ్రత్త గురించి విశదీకరించారు. షు సైజ్ కొలతలు, యూనిఫాం కొలతలు, వాటి వినియోగం గురించి వివరిస్తూ అధికారులకు స్టాక్ పాయింట్స్ ఎంపిక, నిర్వాహణ పంపిణీ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి దిశానిర్దేశం చేశారు. జిల్లా స్థాయిలో రేపటి నుంచి విద్యార్థుల యొక్క బూట్లు సంబం ధించి కొలతలను అక్కడక్కడ మండల స్థాయిలో పాఠశాల స్థాయిలో పర్యవేక్షిం చాల్సిన ఆవశ్యకతను, పర్యవేక్షించే విధానాన్ని వివరించారు. సమగ్ర శిక్ష అడి షనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి సెక్టోరియల్ అసిస్టెంట్ సెక్టోరి యల్ అధికారులుపాల్గొన్నారు.

మాట్లాడుతున్న వాసుదేవరావు

'జగనన్న నువ్వే మా భవిష్యత్తు'

ఉలవపాడులో...

ప్రజాశక్తి -ఉలవపాడు

మండలంలోని భీమవరం గ్రామ సచివాలయం1లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల గురించి గృహ సారథులు వివరిస్తున్నారు. భీమవరం1 సచివాలయ కన్వీనర్ చీమకుర్తి కష్ణారెడ్డి, గహసారథులు చింతం వెంకారెడ్డి, పాలవల్లి శ్రీని వాసరెడ్డి, మల్లవరపు మౌనిక, వాలంటీర్ ఎం కామాక్షమ్మ ఉన్నారు.

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని బడేవారిపాలెం ఎస్‌సి కాలనీలో జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆ గ్రామ వైసిపి నాయకులు నల్లమోతు చంద్రమౌళి ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కొల్లూరి లక్ష్మి నరశిం హం, ఆదిలక్ష్మి, గృహసారథులు పాల్గొన్నారు.



వలేటివారిపాలెం మండలంలో..

'కెజిబివి'లో ప్రవేశానికి త్వరపడండి..!

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు కేంద్రీయ విద్యాలయంలో 2వ తరగతి నుంచి 9వ తరగతి కోసం స్వీకరిస్తున్న దరఖాస్తులు నేటితో ముగియునున్నాయి. బుధవారం చివరి తేదీ అని, మధ్యాహ్నం 1.00 గంటలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆ కేంద్ర విద్యాలయం ప్రిన్సిపల్ తెలిపారు.

14న ఉచిత మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :ఎపిఎస్‌డబ్ల్యుఆర్ఎస్, ఎపిఆర్ఎస్‌లో ఐదో తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మండలంలోని బడేవారిపాలెం స్పెషల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 14వ తేది ఉదయం 9 గంటలకు ఉచితంగా మోడల్ పరీక్ష నిర్వహిం చనున్నట్లు ఉపాధ్యాయుడు వలేటి మాలకొండయ్య తెలిపారు. విద్యార్థులలో చిన భయాన్ని పోగొట్టేందుకు, ఓఎంఆర్ షీటుపై అవగాహన కల్పించే ఉద్దేశంతో పరీక్ష జరుపుతున్నట్లు వివరించారు. వివరాలకు 994 8889919 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. పరీక్షకు ఎలాంటి రుసుం లేదన్నారు. అత్యధిక మార్కులు సాధించిన వారికి బహు మతులు అందజేస్తామన్నారు. పరీక్షను అత్తిం టివారి పాలెం గ్రామ అంబే ద్కర్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మాలకొండయ్య పేర్కొన్నారు.

వార్షికోత్సవ వేడుకలు

తోటపల్లిగూడూరు : మంత్రి కాకాణజ గోవర్ధన్ రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని వైసీపీ శ్రేణులు చేసిన సంబురాలు అంబరాన్ని అంటాయి. మండలం నరుకూరు గ్రామంలో మాజీ సర్పంచ్ ఆకుల మధు ఆధ్వర్యంలో జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధులు తలమంచి సురేంద్ర బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మంత్రి గోవర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు నెల్లూరు నగరంలోని విశ్వభారతి అంధ విద్యా ర్థుల మధ్య వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫాస్టర్ రెవరెన్ కంచర్ల ప్రభుదాస్ ప్రార్ధన చేయగా సురేంద్ర బాబు అంధ విద్యార్థులతో కేక్ కట్ చేయించి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని కష్ణపట్నం సిఐ కె. వేమారెడ్డి సూచించారు. మంగళవారం ఆయనతోపాటు మండలంలోని నరుకూరు జంక్షన్‌లో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేమారెడ్డి వాహన చోదకులకు హెల్మట్‌పై అవగాహన కల్పించారు. ఎస్ఐ కె. ఇంద్ర సేనా రెడ్డి, పోలీసులు, మహి ళా పోలీసులు, సచివాలయం పోలీసులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి -వెంకటాచలం :రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రైతు సంఘం కషి చేస్తుందని రైతు సంఘం నాయకుడు కోడూరు వెంకట కష్ణయ్య తెలిపారు. మంగళవారం అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం సందర్భంగా వెంకటాచలం మండలం అనికేపల్లి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేశారు.రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు. ఎస్.కె రసూల్, రహమతుల్లా, ఎలమందల వెంకటేశ్వర్లు, తొలికొండ వేణు, పివెంకయ్య, పి కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ లే అవుట్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఇటీవల భూముల విలువ పెరిగి పోవడంతో రియల్ వ్యాపారులు ఖాళీ భూములను కబ్జాచేస్తున్నారు. మండలంలోని వరిగొండ పంచాయతీ పరిధిలో 950, 951, 955, 956, 960, 966, 967, 968, 969, 970, 971, 972 నెంబర్లలో సుమారు 70 ఎకరాల ప్రభుత్వ, ఇనామ్ భూములు ఉన్నాయి. ఈ భూములను చిన్నచెరుకూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించారు. ఈ నేపథ్యంలో వరిగొండ, ఆర్ వి కండ్రిగ, చిన్న చెరుకూరు గ్రామాలకు చెందిన భూమిలేని నిరుపేదలకు ఆ ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత ఏడాది సెప్టెంబర్ 4 వ ఏతదీన ఆందోళన చేపట్టారు. ఆయా భూముల్లో జెండాలు పాతారు. అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆక్రమణదారుడు ఫేక్ డాక్యుమెంట్లను సష్టించి విక్రయి ంచేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పచ్చ మధు, ఉండ్రాళ్ల శ్రీనివాసులు, కాల్తిరెడ్డి రవణమ్మ, వేగూరు వెంకయ్య, కె. వెంకటసుబ్బయ్య, మారుబోయిన రాజా డిమాండ్ చేస్తున్నారు.

పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నివాళి అర్పిస్తున్న మేయర్ స్రవంతి

పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రముఖ సామాజిక విప్లవోద్యమ పితామహులు, గొప్ప సంఘ సంస్కర్త అయిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా, నెల్లూరులోని తమ కార్యాలయంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు, సాధికారత కోసం చేసిన కషిని కొనియాడారు.సమసమాజ స్థాపనకు కృషి చేసి మహాత్మా జ్యోతి బా పూలే లాంటి మహనీయుల అడుగు జాడల్లో నడుచుకుంటూ వారి ఆశయాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ పేర్కొన్నారు. మంగళవారం జ్యోతిబా పూలే 197వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో వేడుకలు నిర్వహించారు. మహాత్మ జ్యోతిబా పూలే చిత్ర పటానికి ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారా యణమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయ ణమ్మ, మెప్మా పిడి రవీంద్ర, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్.ఈ కష్ణమోహన్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనక దుర్గ భవాని, పశుసంవర్ధక శాఖ జెడి మహేశ్వరుడు, వివిధ బిసి సంఘాల నేతలు, విద్యార్థులు ఉన్నారు.

మంత్రి క్యాంపు కార్యాలయంలో

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కషిచేసిన మహనీయుడు జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి ఘన నివాళులర్పించారు. మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో గల మహాత్మా జ్యోతి బా పూలే గారి విగ్రహానికి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ . కూర్మనాథ్, మాజీమంత్రి, నగర శాసన సభ్యులు అనీల్ కుమార్, జిల్లా అధికారులు, పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ప్రజాశక్తి -కందుకూరు : మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కందుకూరు నియోజవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. కోవూరు రోడ్డులోని పూలే విగ్రహానికి పూలమాలువేసి మంగళవారం నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు ఉన్నారు. పూలే కాంస్య విగ్రహానికి, కందుకూరు పట్టణంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు మంగళవారం పూల మాల వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండల కేంద్రమైన వలేటివారిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరశింహం మాట్లాడారు. టిడిపి నాయకులు వలేటి నరశింహం, గురిజాల బెంజిమెన్, బద్దిపూడి శిఖామణి ఉన్నారు.

పొదలకూరు : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పొదలకూరు బీసీ భవన్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. బిసి సంఘం నాయకులు వూకోటి లక్ష్మీనారాయణ, ఎం. శేఖర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

రాపూరు : మండలంలోని సైదాదుపల్లి గ్రామంలో తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ , జెసిఎస్ దందోలు లక్ష్మీనారాయణరెడ్డితో మంగళవారం జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టారు., పాప కన్ను మధుసూదన్ రెడ్డి నారాయణరెడ్డి కేతు సుబ్బారెడ్డి బత్తిన పట్టాభిరామిరెడ్డి సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు ఉన్నారు.

వెంకటాచలం : నేటి తరాలకు స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే అని టిడిపి మండల అధ్యక్షుడు రాజా యాదవ్ పేర్కొన్నారు. వెంకటాచలంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి శ్రీనివాసులు నాయుడు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మునుస్వామి పాల్గొన్నారు.

పూలదంపతుల విగ్రహాలకు నివాళి అర్పిస్తున్న ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్

కందుకూరులో...

టిడ్కో గృహాలు పరిశీలన

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు పురపాలక సంఘ పరిధిలోని ఉప్పుచెరువులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పట్టణ పథకంలో 1408 జి ప్లస్ త్రీ ఇల్లు నిర్మించి వాటిని ఇదివరకే లబ్ధిదారులకు కేటాయించారు. 300 చదరపు అడుగులు, 365 చదరపు అడుగులు, 430 చదరపు అడుగులు ఇళ్లకు సంబంధించి దాదాపు 1200 ఇళ్లను లబ్ధిదారుల పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. తదుపరి టిడ్కో ఇళ్లకు సంబంధించి హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ యొక్క పనుల పురోగతిని టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, మునిసిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ టిడ్కో ఇంజనీర్లతో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకా లవ్య వధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు సమిష్టిగా కషి చేయాలని అధికారులకు, ఏజెన్సీ సిబ్బందికి వారు తెలిపారు. టిడ్కో సూపరెంటెన్డింగ్ ఇంజనీర్ ఎం చిన కోటేశ్వర రావు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జి.వెంకటేశ్వర రావు, మునిసిపల్ పట్టణ ప్రణాళిక విభాగం కె శ్రీనివాసులు ఉన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

పొదలకూరు : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ ఆదర్శ పాలనను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బిరదవోలులో మంగళవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయని విధంగా సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుం దన్నారు. తొలుత ఆయన ఆయన గ్రామంలో 80 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను, 16 లక్షల రూపాయలతో నిర్మించిన సైడు కాలువలను ప్రారంభిం చారు. మండల ప్రజా ప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు జి. గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కే. చిన్న బ్రహ్మయ్య, మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీని వాసు లురెడ్డి, ఎం. శేఖర్, వి.శ్రీనివాసులు రెడ్డి, గంగిరెడ్డి, భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

గుడ్లూరులో...

గుడ్లూరు :మండలంలోని అడవిరాజుపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి మంగళ వారం ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలు అందరూ సద్విని యోగపరచుకోవాలని తద్వారా ఆర్థికంగా అభివద్ధి కావాలని ఎంఎల్ఎ తెలిపారు. మండల తహశీల్దార్ సూర్యనారాయణ, సింగ్ ఎంపీడీవో శ్రీని వాసులు రెడ్డి, శ్రీనివాసులు ఉన్నారు.

'పార్కిన్సన్స్' నివారణకు సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు : పార్కిన్సన్స్ వ్యాధి మెదడుకు సంబంధించినదని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బిందుమీనన్ పేర్కొన్నారు. మంగళవారం పార్కిన్సన్స్ (వణుకుడు) దినోత్సవాన్ని పురస్క రించుకొని అపోలో వైద్యశాలలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పార్కిన్సన్స్ నివారణకు పలు సూచనలు చేశారు. ఎక్కువగా 60ఏళ్లు పైబడిన వారిలో ఈ వ్యాధి కనిపిస్తుందన్నారు. పూర్తి స్థాయిలో నివారణలేదన్నారు. చేతలు వణకడం, నడక స్పీడు తగ్గడం, మాట తడబాటు వంటివి ఈ వ్యాధి లక్షణాలుగా ఉంటాయన్నారు. జన్యుపరంగా ఇది కేవలం 5శాతం వరకే సంక్రమిస్తుందని చెప్పారు. మెదడులో డోపమైన్ ఉత్పత్తి కాకపోవడం వల్ల ఈ వ్యాధి వస్తుందని తెలిపారు.

డాక్టర్ బిందుమీనన్

మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : సామాజిక విప్లకారుడు, సంఘ సంస్కర్త, అణగారిన కులాల వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.రఘురామయ్య, ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ ఆ నాటి సమాజంలో బ్రాహ్మణ ఆదిపత్యానికి వ్యతిరేకంగా పోరాడా లని, కుల వివక్ష నిచ్చెన మెట్ల సమాజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారని తెలిపారు. దీనికోసం దళితులు, స్త్రీలు, విద్యావంతులు కావాలని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని వారికోసం పాఠశాలలు స్థాపించి అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించి విద్యను అందించారన్నారు. అంటరాని వారికి కూడా బోధించాల్సి రావడంతో ఉపాధ్యా యులు ఎవరూ ముందుకు రాలేదని, చివరకు తన భార్య సావిత్రిబాయి పూలే సాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడని కొనియాడారు. బాల్య వివాహాలకు వ్యతిరేకం గా పోరాడారని, వితంతువులకు పునర్ వివాహాలు చేసుకునేలా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడన్నారు. వితంతువులైన గర్భిణు లకు అండగా నిలిచాడని, సత్యశోధక సమాజాన్ని స్థాపించి శూద్రులను బ్రాహ్మణుల చరనుంచి కాపాడారని, దీనికోసం గులాంగిరి పుస్తకాన్ని రచించి శూద్రులు అతిశూద్రులపై బ్రాహ్మణుల క్రూర వైఖరిని ప్రజలకు వివరించి చెప్పారన్నారు. పూలే ఆశయాలను ముందుకు తీసుకుని పోవడమే నేడు మన ముందున్న కర్తవ్యమని తెలియజేశారు. కార్యక్రమంలో ఎపి గిరిజన సంక్షేమ సంఘం నాయకులు ఏకొల్లు.సుధాకరయ్య, ఎస్‌సి ఎస్‌టి జెఎసి నాయకులు ఇ.మస్తానయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు గోనె దయాకర్, జి.అంకయ్య, మంగలి పుల్లయ్య, కె.పెంచల నరసయ్య, పచ్చ మధు, సిఐటియు సీనియర్ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక సంఘం నాయకులు కటికాల వెంకటేశ్వర్లు, పాలిచర్ల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని ఉన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పాఠశాల సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్‌హమీద్ మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎస్.సుధాకర్ రావు ఇన్‌ఛార్జి(సోషల్), హరి కృష్ణ(గణితం), దొరబాబు(ఆంగ్లం), యెజాజ్ (భౌతిక శాస్త్రం), పిడి సురేష్, అబ్దుల్ షరీఫ్ (ఆంగ్లం), జీలాని బాషా (ఆంగ్లం), సురేష్ (భౌతిక శాస్త్రం), బీ జబీ (జీవ శాస్త్రం), హరికృష్ణ (తెలుగు సిఆర్‌పి) రఫీ పాల్గొన్నారు. ఉపాధ్యాయేతర సిబ్బంది రవీంద్రబాబు, ప్రసన్న, గీత, వనజాక్షమ్మ హాజరయ్యారు.

ప్రజాశకి-కావలి : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మంగళ వారం వ్యకాసం, కెవిపిఎస్ నాయకులు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమలో వ్య.కా.సం. జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి మాల్యాద్రి, కెవిపిఎస్ జిల్లా నాయకులు జాన్, సీతారామయ్య, రాధాకృష్ణయ్య, ఎ.సురేష్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కావలి నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు ఆదేశానుసారం మంగళవారం ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న పూలే విగ్రహం వద్ద భారీ సంఖ్యలో పాల్గొన్న టిడిపి శ్రేణులతో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వక్తలు పొట్లూరు శ్రీనివాసులు, యు.బాలాగురు స్వామి, ఏటూరి శివ, జ్యోతి బాబురావు, ద్రోణాదులు వాసంతి మాట్లాడారు. అమరజ్యోతి, గుత్తికొండ కిషోర్ బాబు, కాకి ప్రసాద్ రావు, మన్నవ రవిచంద్ర, గొట్టిపాటి రాము, అక్కిలిగుంట సూర్య ప్రకాశరావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, గోసు రవియాదవ్, డాక్టర్.ఏగూరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో... డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో మంగళ వారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కావలి ఆంధ్రకేసరి మున్సిపల్ పాఠశాలలో ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో... ఎంఆర్‌పిఎస్ కావలి పట్టణ అధ్యక్షుడు చేవూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎం.ఇ.ఎఫ్. జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు మాదిగ మహాత్మ జ్యోతిబాపూలే చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేవూరు ప్రసాద్ మాదిగ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జానకి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అక్కిలిగుంట యేసురత్నం, మండల అధ్యక్షులు కత్తి శివయ్య, ప్రసాద్, మనోజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో... మహాత్మా జ్యోతిరావు జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర ఉన్న పూలే విగ్రహానికి జనసేన నాయకులు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సమ్మను.వెంకట సుబ్బయ్య, కావలి నియోజకవర్గం కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్, సీనియర్ నాయకులు గుంటుపల్లి కృష్ణయ్య, పట్టణ ఉపాధ్యక్షులు నాగార్జున, ఐటీ విభాగం అధ్యక్షులు బాలు, పట్టణ కార్యదర్శి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సామాజిక తత్త్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే జీవితం అందరికీ ఆదర్శమని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆత్మకూరు ఆర్‌డిఒ ఎస్ కరుణకుమారి, ఇతర ప్రజా ప్రతినిధులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆ రోజుల్లోనే విద్య కోసం జ్యోతిరావుపూలే విశేష కృషి చేశారని, స్త్రీ విద్యను ప్రోత్సహించేందుకు తన భార్యను పాఠశాలకు పంపి ఉన్నత చదువులు చదివించారని పేర్కొన్నారు. గాంధీజీ కంటే ముందుగానే మహాత్మా అని అందరితో నీరాజనాలు అందుకున్న గొప్ప వ్యక్తి జ్యోతిరావుపూలే అని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు బజార్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కోద్ర చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. బత్తుల రవిచంద్ర, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు శెట్టిపల్ల మల్లి, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కుందుర్తి శ్రీనివాసులు, రైల్వే ట్రైన్ ఎ గ్రేట్ గార్డ్ మిట్ట మురళి, మిట్ట అశోక్, బిట్రగుంట అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్, బోగోలు ఎలక్ట్రికల్ లైన్మెన్ గడ్డం రమేష్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : భారతీయ సామాజిక ఉద్యమ పితామహుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాలకు విద్యను జ్ఞానాన్ని అందించిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడకలను సీతారామపురం బస్టాండు సెంటర్లో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే గారు ఈ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు వక్తలు మాట్లాడారు. కార్యక్రమానికి మహనీయుల విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు నేలటూరి జాషువా అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎలిషాకుమార్ కలివెల, రాష్ట్ర బిసి కార్పొరేషన్ (భట్రాజు) డైరెక్టర్ పి.సి.అల్లూరురాజు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎడమ తిరుప తయ్య, మాజీ మండల అధ్యక్షులు నేలటూరి అబ్రహం, రామిశెట్టి తిరుపతయ్య, టీచర్ కొండయ్య, పెద్ద గౌస్, ఈరి కన్నా, ఈరి కరు ణ, పిడతల ఆంటోనీ, కొడవటికంటి కిరణ్, ఎం.గురవ య్య, మామిడి బాలసుబ్బయ్య, నాగ య్య, చంటి, వెంకటేశ్వర్లు, వెంకటపతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మహాత్మా జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండల సభ్యుడు దోడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అన్నారు.స్థానిక వైసిపి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 107వ జయంతి సందర్భంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే దళితుల పక్షాన నిలబడి వారి కోసం పోరాటం చేశారన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పచ్చిపాల రాధాకష్ణారెడ్డి, రామి రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, శివుని నరసింహారెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, కవరగిరి ప్రసాద్ పాల్గొన్నారు.

జవానుకు ఘన వీడ్కోలు

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రజాశక్తి-సీతారామపురం : దేశ రక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తూ జమ్మూ కాశ్మీర్‌లోని లడక్ ప్రాంతంలో ఉన్న మంచుకొండల్లో ప్రమాదవశాత్తు జారిపడి మిలటరీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సీతారామపురం గ్రామానికి చెందిన ఆర్మీ జవాను మండ్ల ప్రసాద్ బాబు (42) అంత్యక్రియలు మంగళవారం అశేష జన సందోహం మధ్య ఘనంగా జరిగాయి. ప్రజలందరూ ఆర్మీ జవాన్‌కు అంతిమ వీడ్కోలు పలకడానికి భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వివరాల మేరకు.. సీతారామపురం పురానికి చెందిన మండ్ల ప్రసాద్ 21 సంవత్సరాలుగా ఆర్మీలో జవాన్‌గా పనిచేస్తున్నారు. ప్రమాదవశాత్తు మంచుకొండల్లో జారిపడడంతో తోటి జవాన్లు వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. మృతుడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. మండ్ల ప్రసాద్ మంగళవారం ఉదయం స్వగ్రామానికి తీసుకురావడంతో గ్రామం శోకసంద్రంలో మునిగింది. ప్రసాద్ బాబు అంతిమయాత్రలో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మిలటరీ లాంఛనాలతో అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రసాద్‌బాబు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఎంఎల్ఎ నల్లపరెడ్డిపై టిడిపి ధ్వజం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : టిడిపి జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి, అర్హత కోవూరు ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డికి లేదని టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్రచౌదరి ధ్వజమెత్తారు. మంగళవారం కొత్తూరులోని విద్యుత్ కార్యాలయం వద్ద పెరుగిన విద్యుత్ ధరలను నియంత్రించాలని మండల టిడిపి నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి యూనిట్‌కి 40 పైసలు అదనంగా ప్రజలపై భారం మోపుతూ వైసిపి ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తున్నారు. 2019 నుండి వరుసగా 7వసారి విద్యుత్‌చార్జీలు పెంచిన ఘనత ఒక్క వైసిపికే దక్కుతుందన్నారు. ఇప్పటి తమ పార్టీపై, తమ నాయకులపై అనవసరంగా నోరు పారేసుకుంటే సహించబోయేది లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, మైనార్టీ నేత ఎస్.కె.జిలానీబాషా, మునగాల రంగారావు, లెనిన్, సుధాకర్, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని గండవరం విద్యుత్ స్టేషన్ పరిధిలో జరిగిన పెరిగిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి అనే కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఇప్పటికి 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సాధారణ ప్రజల ఆర్థిక భారం పెంచారన్నారు. మాట తప్పని జగన్ ఇప్పటికి 8 సార్లు ఒక్క విద్యుత్ విషయంలోనే మాట మార్చారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు [illegible], ఎంపిటిసి [illegible] గరికపాటి రాజేంద్ర, కరకట మల్లికార్జున, చక్క మదన్మోహన్ రావు, నాశం ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మే 31 నుంచి కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మే 31 నుంచి జగనన్న విద్యాదీవెన కిట్లను ప్రతి పాఠశాలకు పంపుతున్నట్లు జిల్లా నోడల్ ఆఫీసర్ ఎ.సుబ్బారావు తెలిపారు. మంగళవారం కొత్తూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భోజన సదుపాయాలు గుర్చి విద్యార్థులను అడిగి ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న విద్యాదీవెన కిట్లను మే 31 నుండి 100శాతం ప్రతి పాఠశాలకు, ప్రతి విద్యార్థికి క్వాలిటీగా చేరే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రతి కిట్‌లో ఎనిమిది రకాల వస్తువులు ఉంటాయన్నారు. సురక్షితంగా ప్రతి విద్యార్థికి చేరేందుకు ప్రత్యేకంగా నూతన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. మే 31 నుంచి రూట్ మ్యాప్‌తో ఆర్‌టిసి బస్సుల్లో ప్రతి స్కూలుకు కిట్లను సురక్షితంగా చేరవేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : జగనన్న విద్యా కానుక 4 స్టాక్ పాయింట్లు విద్యాశాఖ ఆర్‌జేడి సుబ్బారావు మండలంలోని జెడ్‌పి బాలికోన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లకు సంబంధించిన స్టాక్ పాయింట్లను ఆయన పరిశీలించారు. విద్యార్థులు తింటున్న భోజనాన్ని కూడా ఆయన విద్యార్థులతో పాటు తిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక 48 సంబంధించిన కిట్లను స్టాక్ చేస్తున్నామన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖాధికారి, తదితర సిబ్బంది ఉన్నారు.

డిఆర్‌డిఎ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ముంగమూరు సచివాలయం, ఏనుగుల బావి సచివాలయంలో మంగళవారం డిఆర్‌డిఎ కనకదుర్గ భవాని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు సలహాలను తెలియజేశారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ మాట్లాడుతూ సచివాలయంలో పనితీరుపై ఆరా తీశామని, ప్రభుత్వ పథకాలు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజలకు సరిగా అందుతున్నాయా.. లేదా.. పరిశీలించామన్నారు. ఆధార్ కార్డుల సర్వీసులు, కళ్యాణమస్తు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు మొదలగు ప్రభుత్వ పథకాలు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజలకు చేరువయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో మంగమూరు గ్రామ సర్పంచ్ సుప్రజ, వైసిపి నాయకులు, ఉప సర్పంచ్ రాయి వినోద్ యాదవ్, ఇఒపిఆర్‌డి, ముంగమూరు సచివాలయ సిబ్బంది, ఏనుగులబావి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు ఉన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ప్రజలు తెలిపిన ప్రతి రెవెన్యూ సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలోని ఎంజిఆర్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ఆర్‌డిఒ ఎస్.కరుణకుమారితో కలిసి ప్రతి మండలానికి సంబంధించి రెవెన్యూ సమస్యలపై ఆయన ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమయ్యేంత వరకు ప్రతినెలా సమీక్ష సమావేశాలు నిర్వహించి అర్జీల పరిష్కారంపై కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మున్సిపల్ ఏఈ ప్రసాద్, వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బికెలో రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు : జిల్లా వనరుల కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం వారి పరస్పర సహకారంతో మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్‌సి ఏడిఎ మారుతీ దేవి పాల్గొని మాట్లాడారు. ఎడగారు వరి పంటలో పాటించాల్సిన జాగ్రత్తలను గుర్చి రైతులకు వివరించారు. [illegible] రైతులు కెవిసిఎం రకమైన వరి వేయడానికి మక్కువ చూపిస్తున్నారన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరి మార్కెటింగ్ విధానాన్ని, అలాగే వివిధ ప్రాముఖ్యతలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ఎఓ శిరీష, మధురిమా, కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు శాస్త్రవేత్త లోకేశ్ బాబు పాల్గొన్నారు.

కెజిబివిలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ కోరారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 6వ తరగతి విద్యార్థులు, అలాగే ఇంటర్ బైపిసి గ్రూప్ విద్యార్థులు, 20వ తేదీ వరకు ప్రతి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం 8500480455 నెంబరుకు సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు నుండి వీరాలకు వెళుతున్న కారు టైరు పేలి ప్రమాదానికి గురై రుద్రకోట జాతీయ రహదారిపై బోల్తా పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ప్రమాదంలో ప్రయాణిస్తున్న [illegible] (45) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడినవారిని కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కావలి రూరల్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బాపట్ల జిల్లా వీరాలలోని సల్మాన్ సెంటర్‌కు చెందిన గుంటూరు వెంకట సుబ్బారావు, వాళ్ల పిన్ని కౌసల్యమ్మ నెల్లూరులో ఉండగా చూసి రావడానికి కుమారుడైన శ్రీకాంత్ డ్రైవర్‌గా, భార్య పద్మావతి, పక్కింటి అమ్మాయి ఆడవ యశ్వంతితో కలిసి కారులో నెల్లూరుకి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రుద్రకోట సమీపంలో పాలిటెక్నిక్ కళాశాల దగ్గర మధ్యాహ్నం 2.30 గంటలకు కారు [illegible] టైరు పగిలిపోవడంతో కారు స్పీడ్‌గా పోతుండగా అదుపుతప్పి బోల్తా పడినట్లు, కారులో ఉన్న పద్మావతికి బలమైన దెబ్బలు తగిలి అక్కడికక్కడే చనిపోయింది. కారులో ఉన్న సుబ్బారావుకు లోగాయాలు కాగా, పక్కింటి అమ్మాయి యశ్వంతి తలకు బలమైన రక్త గాయాలైనట్లు, అంతటా దెబ్బలు తగిలిన వారిని హైవే అంబులెన్స్‌లో కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ మేరకు కావలిరూరల్ ఎస్ఐ ఎం.వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

70శాతం ప్రజలకు వ్యవసాయమే ఆధారం

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : భారతదేశంలో నూటికి 70 శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారని, వ్యవసాయమే అన్ని రంగాలకు మూలమని జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, ఎపి రైతు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్కు కృష్ణ ప్రసాద్, కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని పంట వీధిలోని రైతుసంఘం నాయకులు జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1936లో రైతు సంఘం ఏర్పాటు నిర్వంహించారని, అప్పటినుండి దేశంలో జమీందారీ తనం రాజరికానికి వ్యతిరేకంగా రైతు పోరాటం సాగించారని తెలిపారు. పరిస్థితులన్నింటినీ సమీక్షించుకుని ఆలిండియా కిసాన్‌మోర్చా అనే సంఘాన్ని ఆచార్యరంగ సహజానంద సరస్వతి అనే వాళ్లు స్థాపించి ఈ రైతు సమస్యలపై బ్రిటీష్ వాళ్లతోనే పోరాడారని తెలిపారు. రైతు సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, చర్లో సుబ్బరామిరెడ్డి, ఆవాజ్ జిల్లా నాయకులు యస్థాని, ఎం.నాగేంద్ర, అహ్మద్ భాషా, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మూలి వెంగయ్య

ప్రజాశక్తి-డెస్క్ : అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామరమడుగు గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ జెండా ఆవిష్కరణలో రైతు సంఘ జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య పాల్గొని నినాదాలు ఇచ్చారు. రైతు సంఘం నాయకులు గండవరపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం..

- సిపిఎం, సిపిఐ, సిఐటియు నాయకులు

మాట్లాడుతున్న టివివి ప్రసాద్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా 14వ తేదీన బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఏకధాటిగా ఉద్యమిం చాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇందుకూరుపేట సిపిఎం కార్యాలయంలో సిపిఎం, సిపిఐ, సిఐటి యు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధి కోసం కులాల మధ్య మతాల, మధ్య గొడవలు పెడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం మనుధర్మ శాస్త్రం పేరుతో శూద్రులు, ఎస్‌సిలు, దళితులు మధ్య గొడవలు పెడుతుందన్నారు. వీటిని ఎండగడుతూ వామపక్షాలు సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేస్తున్నామన్నారు. ప్రభుత్వంగ సంస్థలను ప్రయివేటు చేయడమే లక్ష్యంగా, ఆదాని, అంబానీల సంక్షేమ దిశగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి రంగాన్ని ప్రయివేటు పరం చేస్తూ అదాని, అంబానీలకు దత్తపుత్రులుగా బిజెపి వ్యవహరిస్తుందన్నారు. వీటిని ప్రశ్నించాల్సిన వైసిపి, టిడిపి ప్రభుత్వాలు వీటిని ప్రశ్నించకపోగా బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నా యన్నారు. బిజెపి విధానాలకు, బిజెపిని ప్రశ్నించ లేని వైసిపి, టిడిపి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో 14 తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతి వాడలో ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిపిఐ మండల అధ్యక్షులు ఎస్.కె.షానవాజ్, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్.కె.చాన్‌బాషా, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

టివికండ్రిగ గ్రామస్తులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నం పంచాయతీ పరిధిలోనీ టివికండ్రిగ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న 4 కుటుంబాల బహిష్కరణ ఉదంతంతో కోవూరు సిఐ రామకృష్ణ, తహశీల్దారు సుబ్బయ్య మంగళవారం ఆ గ్రామానికి చేరుకుని గ్రామస్తులు పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువర్గాలను పిలిచి మందలించి మళ్లీ గొడవలు పునరావృతం కాకుండా కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం ఉండి అన్నదమ్ముల వలె మెలగాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ చల్ల వాసు, విఆర్ఒ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

భద్రంగా 'జగనన్న కానుకలు'

ప్రజాశక్తి-కొడవలూరు : గుడ్ కండీషన్లో ఉన్న గదుల్లోనే జగనన్న విద్యా కానుకలు భద్రపరచి పాఠశాలలకు తరలించడం జరుగుతుందని విద్యా శాఖ ఆర్‌జెడి వివిఎస్.సుబ్బా రావు స్పష్టం చేశారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలోని గదులను మంగళవారం ఆయన పరిశీలించి గుడ్ కండీషన్లో ఉన్న నాలుగు గదులను ఎంపిక చేశారు. సీసీ ఎస్‌కె మహబూబ్ బాషా, ఎంఇఒ జి.వసంత కుమారి, హెచ్‌ఎం ఇందిరాదేవి, సీఆర్పీలు జే.పెంచలరావు, ఎం.దయాకర్, ఉపాధ్యాయులున్నారు.

పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న డ్రెయినేజీ కాలువలో చెత్తాచెదారం బాగా పేరుకు పోయి బాగా దుర్వాసన ఎగజల్లు తుండడంతో మంగళవారం పారిశుధ్య పనులు చేపట్టారు. పారిశు ధ్య సమస్యను కొంతమంది గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాసులు దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆయన పారిశుధ్య కార్మికులతో కాలువలను చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించారు. దీంతో కాలువలో చెత్తాచెదారం మురుగు లేకుండా అంతా క్లీన్ అవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సంగంలో అన్నదానం

ప్రజాశక్తి-సంగం

స్థానిక ఇరిగేషన్ కార్యాలయం వద్ద శ్రీ కామాక్షిదేవి సమేత సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఇరిగేషన్ ఎఇ కృష్ణ, సిబ్బంది అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇరిగేషన్ డిఇ మధు పాల్గొని ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కనిగిరి రిజర్వాయర్ ఎఇ వినయ్, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపికి పాలించే అర్హత లేదు : కాంగ్రెస్

ప్రజాశక్తి - కావలి

రాహుల్ గాంధీకి 2 ఏళ్ల జైలు శిక్ష పేరుతో పార్లమెంట్ సభ్యత్వాన్ని తొలగించిన దుష్ట బిజెపికి కేంద్ర ప్రభుత్వాన్ని పాలించే అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఎస్.కె.మస్తాన్‌వలీలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైట్‌హౌస్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతాల వెంకట్రావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రపంచ ధనవంతుడు అదానికి రూ.20లక్షల కోట్లు నరేంద్రమోడీ దోచిపెట్టాడని హిండెన్‌బర్గ్ విదేశీపత్రికలో పేర్కొంటే, ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రశ్నించాడని రాహుల్ గాంధీపై కేసు పెట్టారని తెలిపారు. ఈ కేసును అప్పటి జడ్జి మూసివేస్తే, ఇటీవల బిజెపి మార్కు ఆర్.ఎస్.ఎస్. జడ్జితో కేసును తిరగతోడించి, కారణం లేకపోయినా 2ఏళ్ల జైలు శిక్ష వేయించారని ఆరోపించారు. ఈ శిక్ష చూపించి 7ఏళ్లపాటు రాహుల్‌గాంధీ పార్లమెంట్ సహభ్యత్వానికి అనర్హుడుగా చేశారన్నారు. ఈ చర్యతో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఈ ప్రచారంలో భాగంగా తాము జిల్లాలోని నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, ఉదయగిరి, కావలి నియోజకవర్గాల్లో ప్రచారం చేశామన్నారు. ఈ సందర్భంగా తమ పార్టీ నాయకులను, కార్యకర్తలతో సమీక్షా సమావేశాలు జరుపుతున్నామని వారు వెల్లడించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతాల వెంకట్రావు, నాయకులు లేళ్లపల్లి సురేష్‌బాబు, అనిల్ కుమార్, గణేశ్‌బాబు, రంగస్వామి, రాంభూపాల్‌రెడ్డి, మానస, లత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : వెనుకబడిన మెట్ట ప్రాంతంలో అత్యధిక వలసలు నాయకుల వైఫల్యమైనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు మాజీ ఎంఎల్ఎ మస్తాన్ వలీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం స్థానిక అల్ ఖైర్ కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దుద్దుకూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ విస్తరణ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన పిసిసి రాష్ట్ర ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం నుంచి 80 శాతం వరకు బతుకుదెరువు కోసం వలసలు వెళ్తున్నారని ఈ ప్రాంతం ఇంతలా వెనుకబడిన దానికి కారణం నాయకుల వైఫల్యమని దుయ్యబట్టారు. సామాన్యుడు బ్యాంకు మెట్లు తొక్కగలిగి బ్యాంకులో రుణాలు తీసుకునే స్థాయికి ఎదగడం ఇందిరా గాంధీ ప్రవేశపెట్టిన సంస్కరణలేనని ఈ దేశం కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని, అలాంటి కాంగ్రెస్ పార్టీని కూడగట్టే ప్రయత్నం ప్రతి ఒక్కరూ చేయాలని ఆశాభవం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రస్తుతం రూ.500లకే గ్యాస్ ఇస్తున్నారని మిగతా రాష్ట్రాలలో రూ.1100 పెట్టి కొనుక్కునే పరిస్థితి ఉందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత రాజకీయ నాయకులైన మేకపాటి రాజమోహన్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయాల్లోకి వచ్చి బలపడిన వారేనని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నం లతారెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ పరకాల రంగస్వామి, స్టేట్ జనరల్ యూత్ కోఆర్డినేటర్ గణేష్ బాబు, జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ కొండా అనిల్ కుమార్, షేక్ కరీం, మాజీ ఎంపిపి సత్తెనపల్లి బాలయ్య, మండల అధ్యక్షులు చంద్రమౌళేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మస్తాన్‌వలీ

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్ : ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, దేశ ప్రజలను తాకట్టు పెట్టి కోట్లు సంపాదిస్తున్న ఘనత బిజెపిదని ఎద్దేవా చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తెచ్చే వరకు విశ్రమించకుండా శ్రమిస్తామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దేవకుమార్‌రెడ్డి, ఆత్మకూరు ఇన్‌ఛార్జి చేవూరు శ్రీధర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వల్లే దేశం అభివృద్ధి చెందిందని ప్రస్తుతం ఉంటున్న బిజెపి ప్రభుత్వం దేశాన్ని భ్రష్టుపట్టిస్తూ దేశ చరిత్రను వివిధ రకాల స్కామ్‌ల వైపు తీసుకెళు ందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్షాన్ని లేకుండా పరిపాలన చేయాలని ఆకాంక్షతో రాహుల్ గాంధీపై అబద్ధపు కేసులను పెట్టీ ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడంతోనే మోడీ తన పతనానికి తానే సర్వం సిద్ధం చేసుకున్నారని తెలిపారు. మోడీ దేశ ప్రజల పరువును దేశ ఆర్థిక వ్యవస్థను తన బినామీలైన ఆదానీ, అంబాని వంటి వ్యక్తుల చేతిలో పెట్టి దేశాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఎ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలీ, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందరి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ లబ్ధి కరపత్రాలను అందచేసి ప్రభుత్వం వారి కుటుంబానికి అందచేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో తాను ఇప్పటి వరకు 42 సచివాలయాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించామని, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన తన లాంటి వారికి ఇది మంచి వేదికలా నిలిచిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికీ వివరించేందుకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు ఇళ్ల వద్ద ఉండే సమయంలోనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు సెల్ఫీ ఛాలెంజ్‌లు గురించి చెబుతున్నారని, అర్బన్ ప్రాంతాల్లో అభివృద్ధి జరగలేదని, ప్రజలు మాట్లాడుతున్న ప్రలోభ మాటలు పెడుతున్నారని, వారందరూ తమతో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అర్బన్ ప్రాంతాల్లో పర్యటిస్తే వైసిపికి ప్రజల నుంచి లభించే ఆదరణ వారికి కూడా తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న వెంటే నడుస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, వార్డు కౌన్సిలర్ కోడూరు కౌసల్యమ్మ, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, తదితరులున్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 29/2020

మేకల సుశీలమ్మ ... వాది

వర్సెస్

కొల్లూరి హరిబాబు ... ప్రతివాది

నోటీసు

టు,
కొల్లూరి హరిబాబు, తండ్రి **మాలకొండయ్య,**
నూకవరం గ్రామం, వలేటివారిపాలెం మండలం,
పూర్వం ప్రకాశం జిల్లా,
ప్రస్తుతం: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు దావాలోని పరిహారం డిక్రీ కోరి నీ మీద వాది దాఖలు చేసియుండుట వలన నీవు స్వయంగా గానీ, నీ నుంచి సంపూర్ణంగా సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గానీ సదరు దావా ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే12-04-2023 దిన** వాయిదా వేయబడుచున్నది. కావున పైతేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ వ్రాతమూలకంగా తెలుపుకొన వలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై దావా తీర్మానించెదరు.

వాయిదా: 12-04-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
టి.గోపాలకృష్ణమూర్తి
వాదితరపు న్యాయవాది, కందుకూరు

పేరు మార్పు

నా పేరు **చాగం ఓబులు రెడ్డయ్** (పాతపేరు) అడ్రసు 28-3-11/9, ఫ్లాట్ నెంబర్: 303, వినాయక టవర్స్, శ్రీరామ్ నగర్ కాలనీ, కె.పి.ఆర్. కళ్యాణమండపం దగ్గర, మైపాడు గేటు, నెల్లూరు (ఎ.పి).
చాగం ఓబులు రెడ్డయ్(పాతపేరు) క్రొత్తపేరు **చాగం ఓబుల్ రెడ్డి,** తండ్రి **చాగం పాపిరెడ్డి.**

డాక్యుమెంట్లు పోయినవి

రామరాజు కార్తికేయ, తండ్రి **వి.ఎస్. రామరాజు,** డోరు నెం.8-556, రంగనాయకులపేట,నెల్లూరు వాస్త వ్యులు అయిన వీరికి సంబంధించిన ఆస్తి **దాక్యుమెంట్లు నెం.34/1984 తేది:09-03-1984 మరియు దాక్యు మెంట్లు నెం.691/1995** నెంబర్ల **తేది: 02-02-1996** గల ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు గతం లో బాలాజీనగర్ సెంటర్ వద్ద జెరాక్స్ తీసుకొని వస్తుండగా మార్గమధ్యలో పోయినవి. ఈ విషయమును పేపరు ప్రకటన గతంలో రామరాజు కార్తికేయ ఇచ్చియున్నారు. ఇప్పుడు మేము పైన తెలిపిన ఆస్తిని కొనదలచినందు వలన ఈ ఆస్తి విషయము తాలూకు నిమిత్తమై ఎవ్వరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల తగు ఆధారములతో మమ్ములగానీ, మా అడ్వకేట్‌ను గానీ సంప్రదించవలసినదిగా మనవి.

ఎం.పి.కుమార్ రెడ్డి
సెల్: **98484 67004**

ఎన్.వి.యుగంధర్
అడ్వకేట్, నెల్లూరు
సెల్: **93815 46304**

పేరు మార్పు

నా పేరు **చాగం పాపయ్య** (పాతపేరు) అడ్రసు 28-3-11/9, ఫ్లాట్ నెంబర్: 303, వినాయక టవర్స్, శ్రీరామ్ నగర్ కాలనీ, కె.పి.ఆర్. కళ్యాణమండపం దగ్గర, మైపాడు గేటు, నెల్లూరు (ఎ.పి).
చాగం పాపయ్య (పాతపేరు) క్రొత్తపేరు **చాగం పాపి రెడ్డి**

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No. 539/2020

O.S.No. 29/2020

మేకల సుశీలమ్మ ... పిటిషనరు / వాది

వర్సెస్

కొల్లూరి హరిబాబు ... రెస్పాండెంట్ / ప్రతివాది

నోటీసు

టు,
కొల్లూరి హరిబాబు, తండ్రి **మాలకొండయ్య,**
నూకవరం గ్రామం, వలేటివారిపాలెం మండలం,
పూర్వం ప్రకాశం జిల్లా,
ప్రస్తుతం: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లోని పరిహారం అటాచ్‌మెంట్ బిఫోర్‌జడ్జిమెంట్ కోరి నీ మీద పిటిషన్ దాఖలు చేసియుండుట వలన నీవు స్వయంగా గానీ, నీ నుంచి సంపూర్ణంగా సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గానీ సదరు దావా ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే12-04-2023 దిన** వాయిదా వేయబడుచున్నది. కావున పైతేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ వ్రాతమూలకంగా తెలుపుకొన వలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించెదరు.

వాయిదా: 12-04-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
టి.గోపాలకృష్ణమూర్తి
వాదితరపు న్యాయవాది, కందుకూరు